సాక్షి

పార్వతీపురం మన్యం

శనివారం । 4 । మే । 2024



ఆమె చేతిలోనే ఫలితం

అన్నింటా పురుషులతో సమానం అనిపించుకునే మహిళలు ఓట్లలో మాత్రం సగానికి పైగానే ఉన్నారు.

- 10లో



ప్రతి ఆస్పత్రిలో సీసీ కెమెరాలు

నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ అన్నారు.

- 10లో

లోక్ ఆదాలత్ జూన్ 29కి వాయిదా

పార్వతీపురంటౌన్: మే 11న జరగాల్సిన జాతీయ లోక్‌అదాలత్ వాయిదా వేశామని జిల్లా రెండవ అదనపు జడ్జి ఎస్.దామోదరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 11న రెండవ శనివారం, 13న సార్వత్రిక ఎన్నికలు, అధిక ఎండల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం జూన్ 29వ తేదీకి మార్చామని, కక్షిదారులంతా గమనించాలని సూచించారు.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- కలెక్టర్ నిషాంత్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు

పార్వతీపురం: సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిషాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయనతో పాటు ఎస్పీ విక్రాంత్‌పాటిల్, అరకు పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకుడు ప్రమోద్ కుమార్ మెహర్దా, పార్లమెంట్ నియోజకవర్గం పోలీసు పరిశీలకుడు నయీం ముస్తఫా మన్సూరీ, శాసనసభ నియోజక వర్గాల వ్యయ పరిశీలకుడు రమాకాంత్ ప్రధాన్, పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకుడు గురుకరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను, పర్యవేక్షణను కలెక్టర్ నిషాంత్‌కుమార్, ఇతర అధికారులు వివరించారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

మక్కువ: మండల కేంద్రం మక్కువలోని కూరాకుల వీధిలో ఓవ్యక్తిపై హత్యాయత్నం చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి బొబ్బిలి సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై పి.నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల1వతేదీన కూరాకుల వీధికి చెందిన కోట రామకృష్ణపై, మక్కువకు చెందిన సూర్యనారాయణ, హరి, బర్రి అనే వ్యక్తులు హత్యాయత్నానికి ప్రయత్నించడంతో రామకృష్ణ గాయాలపాలయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను స్థానిక చర్చిసెంటర్ వద్ద శుక్రవారం అరెస్టుచేశారు. విచారణ అనంతరం నిందితులను బొబ్బిలి సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై చెప్పారు.

సాలూరులో ఫ్లాగ్‌మార్చ్



ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీసులు

సాలూరు: ఏఎస్పీ సునీల్‌షరోన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో సాలూరు పట్టణంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఎన్నికల వేళ అందరు ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు వాసునాయుడు, బాలకృష్ణ, ఎస్సైలు సురేష్, సీతారాం, రమణ, ప్రత్యేక పోలీస్ బృందాలు పాల్గొన్నారు.

మేజిస్ట్రేట్‌లు బాధ్యతల స్వీకరణ

సాక్షి ప్రతినిధి, విజయనగరం:జిల్లాలో ముగ్గురు మేజిస్ట్రేట్‌లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మొబైల్ మేజిస్ట్రేట్‌గా పి.బుజ్జి, ఎక్సైజ్ మేజిస్ట్రేట్‌గా ఎం.శ్రీనివాసరావు, చీపురుపల్లి మేజిస్ట్రేట్‌గా వై.ప్రేమలత ఆ కోర్టుల ఇన్‌చార్జిగా ఇంతవరకు వ్యవహరించిన మేజిస్ట్రేట్‌లు బి.రమ్య, రత్న కుమారిల నుంచి చార్జ్ తీసుకున్నారు. వీరు ముగ్గురు గుంటూరు, విశాఖపట్నం, గాజువాకలో పనిచేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు.

గుర్తుకొస్తున్నాయి..!

- గతం: మరువం
- ప్రస్తుతం: నమ్మం
- ప్రతిపక్షంపై పింఛన్ లబ్ధిదారుల నిశ్చితాభిప్రాయం
- కళ్లముందే కనిపిస్తున్న గతకాలపు పింఛన్ కష్టాలు
- వైఎస్సార్‌సీపీ వచ్చాకే కష్టాలకు చెల్లు
- ఇంటింటికీ వచ్చి వలంటీర్ల ద్వారా నగదు అందజేత
- నేడు మళ్లీ మొదలైన పాత కష్టాలు
- రెండు నెలలుగా పండుటాకుల విలవిల
- ఇప్పుడు మేనిఫెస్టోలో రూ.4 వేలు చేస్తామంటూ మరో బూటకపు హామీ

నాడు: చంద్రబాబు పాలన

ఒకటో తేదీ వచ్చిందంటే..పింఛన్ సొమ్ము కోసం లబ్ధిదారులు పంచాయతీ కార్యాలయాల వద్ద గంటలు, రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చేది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు బయోమెట్రిక్ విధానం ద్వారానే పింఛన్లు ఇవ్వడం వల్ల గ్రామీణ, కొండ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు తలెత్తేవి. సర్వర్ పని చేయలేదన్న కారణంతో ఆయా పంచాయతీ సిబ్బంది పింఛన్‌దారులను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి పంపించేవారు. దీంతో వందలాది మంది ప్రతి నెలా కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి, గంటలకొద్దీ పడిగాపులు కాసేవారు. నాటి చంద్రబాబు హయాంలో 2018 ఏప్రిల్ 2న గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద లబ్ధిదారుల అవస్థలివి.

నేడు: జగన్‌మోహన్‌రెడ్డి పాలన

ఒకటో తేదీ 6 గంటలకే ఇంటి గుమ్మం దగ్గరికి వచ్చి, వేలిముద్ర తీసుకుని, పింఛన్ సొమ్ము అందించే వలంటీర్లు. కరోనా వంటి సమయంలోనూ ఏ రోజూ క్రమం తప్పలేదు. నాలుగున్నరేళ్లు నిరాటంకంగా అందిన సేవలు. లేవలేని స్థితిలో ఆస్పత్రిలో ఉన్నా సరే..ఆ డబ్బులు మందుల ఖర్చులకైనా పనికొస్తాయని ఊళ్లు దాటి కూడా మానవతాదృక్పథంతో రోగుల వద్దకే వెళ్లి వలంటీర్లు పింఛన్లు అందించిన ఉదంతాలు అనేకం. ఇదీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ పాలన. ప్రతి నెలా అందే రూ.3 వేలతో ఎంతోమంది అభాగ్యులు తమ ఇంటి అవసరాలను తీర్చుకునేవారు.



నాడు: టీడీపీ హయాంలో పింఛన్ సొమ్ము కోసం గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో కార్యాలయంలో పింఛనుదారుల పడిగాపులు (ఫైల్)



నేడు: జిల్లా ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగికి అక్కడికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సృజన(ఫైల్)

మరోమారు ఎల్లో కుట్రలు

అధికార వైఎస్సార్‌సీపీపై అక్కసు. వలంటీర్లపై విషం..పండుటాకులపై కడుపు మంట. వెరసి 'పచ్చ' కూటమి పన్నిన పన్నాగం. వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని నిలుపు చేయించాలని ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదు ఫలితం. రెండు నెలలుగా సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పండుటాకులు, ఇబ్బందులు పడుతున్న అభాగ్యులు. నాటి చంద్రబాబు పరిపాలన రోజులను గుర్తు చేసుకుంటున్న అవ్వాతాతలు, దివ్యాంగులు.

సాక్షి, పార్వతీపురం మన్యం:

చంద్రబాబు హయాంలో ఐదేళ్ల క్రితం వరకు పింఛన్ మొత్తాన్ని రూ.వెయ్యి చొప్పునే అందించేవారు. అది కూడా అర్హులందరికీ కాక, కొద్దిమందికే అందేది. 2019 జనవరి వరకు ఇదే మొత్తం కొనసాగేది. అప్పట్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హడావుడిగా టీడీపీ ప్రభుత్వం రూ.2 వేలకు పెన్షన్ పెంచింది. అది కూడా ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన తర్వాత. ఈ సొమ్ము కోసం కూడా పంచాయతీ కార్యాలయాల చుట్టూ గంటలు, రోజుల తరబడి లబ్ధిదారులు పడిగాపులు కాయాల్సి వచ్చేది. వేకువజామున 6 గంటల నుంచే చెట్లు, గట్ల వద్ద పాట్లు పడేవారు. మండుటెండలో నిరీక్షిస్తున్న పండుటాకుల కష్టాలను కళ్లారా చూసిన వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి..తాను అధికారంలోకి రాగానే సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి నేరుగా ఇళ్ల వద్దకే పింఛన్ అందించారు. దీనివల్ల వేలాది మంది వృద్ధులు, దివ్యాంగులు, మానసిక వికలాంగులకు ప్రయోజనం కలిగింది. అంతేకాదు.. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని ప్రతి ఏడాదీ పెంచుకుంటూ వెళ్తూ, రూ.3 వేలు చేసి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారు. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటికే తీసుకెళ్లి పింఛన్ మొత్తం అందించడం గతంలో ఎప్పుడూ, ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. కరోనా వంటి కష్ట సమయమైనా, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఠంఛన్‌గా పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే. ఈ విధానం నాలుగున్నరేళ్లు సాఫీగా సాగింది.

అవ్వాతాతలపై విషం..

ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీనే అవ్వాతాతలకు, అభాగ్యులకు అందించే సామాజిక పింఛన్లపై వలంటీర్లను అడ్డం పెట్టుకుని తెలుగుదేశం పార్టీ రాజకీయం మొదలుపెట్టింది. దీనివల్ల జిల్లాలో వేలాదిమందికి ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తే, ఓటర్లు ప్రభావితం అవుతారంటూ ఒక దుష్ప్రచారాన్ని బయటకు తెచ్చి, 'పచ్చ'బృందం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బ్యాంకుల్లోనే పింఛన్ మొత్తం జమ చేయాలని కోరింది. దీనిపై ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది. గత నెలలో సచివాలయాల వద్ద పంపిణీ చేసినా ఎక్కడో తప్పు జరిగిపోతోందంటూ మళ్లీ టీడీపీ అండ్ కో ఫిర్యాదులు చేసింది. నిత్యం ఫిర్యాదులు రావడంతో డీబీటీతో బ్యాంకుల ద్వారా పింఛన్ మొత్తం ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. ఆ ప్రకారమే ఈ నెల ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిపై కూడా 'ఎల్లో' బ్యాచ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.

మళ్లీ ఆ నాటి రోజులే..

చంద్రబాబు హయాంలో పింఛనుదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో మళ్లీ ఆ కష్టాలను రెండు నెలలుగా చవి చూస్తున్నారు. ఎండల్లో సచివాలయాలు, బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కిలోమీటర్ల దూరం నడిచి బ్యాంకులకు వస్తూ సొమ్మసిల్లిపడిపోతున్నారు. మొన్నటి వరకూ వలంటీర్లే ఇంటికి తెచ్చి, ఒకటో తేదీనే పింఛన్ ఇచ్చేవారని.. చంద్రబాబు చేయించిన ఫిర్యాదుల వల్ల ఈ వయసులో అవస్థలు పడుతున్నామని వృద్ధులు వాపోతున్నారు. చంద్రబాబుకు మాపై ఎందుకింత పగో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తమపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ, రూ.4 వేలు పెన్షన్ అందిస్తానంటే ఎవరు నమ్ముతారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. అధికారం కోసం చంద్రబాబు ఎన్ని అబద్ధాలైనా ఆడుతాడని విమర్శిస్తున్నారు.

రాలేని పరిస్థితిలో ఉన్నవారికి ఇంటివద్దకే..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాలేని పరిస్థితిలో ఉన్నవారికి ఇంటి వద్దకే తీసుకెళ్లి పింఛన్ మొత్తం అధికారులు అందజేస్తున్నారు. మే నెలకు సంబంధించి జిల్లాలో 1,12,947 మందికి 33,88,43,000 మొత్తాన్ని నేరుగా బ్యాంకుల్లో జమ చేయాలని నిర్ణయించారు. 32,124 మంది లబ్ధిదారులకు రూ.8,86,33,500లను అందించేందుకు నిర్ణయించారు. ఇందులో 95 శాతం ఇప్పటికే పూర్తి చేశారు. మొత్తంగా 1,45,071 మంది పింఛనర్లకు గానూ 1,42,731 మందికి పింఛన్ మొత్తం అందజేశారు. రూ.42,07,47,000 మొత్తాన్ని పంపిణీ చేసి, రాష్ట్రంలోనే మూడో స్థానంలో జిల్లా నిలిచింది. వివిధ కారణాలతో డీబీటీ ద్వారా నగదు జమ కాని సుమారు 800 మంది లబ్ధిదారులకు నేరుగా సచివాలయాల ద్వారా పింఛన్లు అందజేస్తామని అధికారులు చెబుతున్నారు.

జగన్ అంటే బాబుకు భయం



సీఎం జగన్ అంటే చంద్రబాబుకు భయం. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతో నాలాంటి పింఛన్‌దారులను ఇబ్బందులు పెడుతున్నాడు. ప్రతి నెలా సీఎం జగన్ దయవల్ల ఇంటి వద్దే పింఛన్ తీసుకునేవాడిని. ఇప్పుడేమో కర్ర సాయంతో బ్యాంకుకు వచ్చి పింఛన్ తీసుకున్నాను. ఏది ఏమైనప్పటికీ పింఛన్‌దారులపై చంద్రబాబు కక్ష సాధింపు సబబుకాదు.

–గొర్లె శ్రీరాములు, వృద్ధుడు, జి.గోపాలపురం, వీరఘట్టం

16 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేశాను



పింఛన్ కోసం 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరఘట్టం బ్యాంకుకు వచ్చాను. ప్రతి నెలా వలంటీర్లు మేము కాలుకదపకుండా పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు చేసిన ఫిర్యాదుతో రెండు నెలలుగా పింఛన్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అయ్యా..చంద్రబాబు నీకిది మంచిది కాదు. నువ్వు ఇలా ఇబ్బంది పెడితే మాలాంటి ముసలోళ్లు ఒక్కరు కూడా నీకు ఓటు వేయరు.

–అన్నపూర్ణ, వృద్ధురాలు, తలవరం, వీరఘట్టం మండలం

సీతంపేట మండలం నుంచి వచ్చాను



మా గ్రామానికి దగ్గరలో బ్యాంకులు లేవు.అందుకే వీరఘట్టం బ్యాంకుకు వచ్చాం. మాలాంటి ముసలోళ్లను పింఛన్ల కోసం ఇంత ఇబ్బంది పెడుతున్న చంద్రబాబును ఇక ఎవరూ నమ్మరు. జగనన్న దయవల్ల ఎప్పుడూ పింఛన్ల కోసం ఇన్ని ఇబ్బందులు పడలేదు.

–ఆరిక రింపిడి, పొల్ల గ్రామం, సీతంపేట మండలం

5,6,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును ఈ నెల 5, 6, 7 తేదీల్లో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. దీని కోసం అన్ని నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.

ఆ మూడు రోజుల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఓటు వేయవచ్చన్నారు. ఓటు హక్కును వినియోగించుకోడానికి విజయనగరంలోని జేఎన్‌టీయూ జీవీ యూనివర్సిటీలో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అకడమిక్ బ్లాక్–1 గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1, 2, 3, 4, 5 గదుల్లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రం విజయనగరం నియోజకవర్గంలో ఓటు కల్గిన ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడానికి కూడా జేఎన్‌టీయూ లోని అకడమిక్ బ్లాక్–2లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ ఓటు విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నవారు, కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.

స్మైల్ ప్లీజ్

గజపతినగరం రూరల్: తెలంగాణా డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క శుక్రవారం గజపతినగరం కేంద్రంలోని ఓ దాబాలో టీ తాగేందుకు ఆగారు. ఒడిశా రాష్ట్రం నుంచి గజపతినగరం మీదుగా విశాఖపట్నం వెళ్తున్న ఆయన కాన్వాయ్ సాయంత్రం ఆరు గంటల సమయంలో టీ తాగేందుకు ఆపారు. ఇరవై నిమిషాల పాటు దాబాలో టీ బ్రేక్ అయ్యిన తరువాత అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అడిగిన వెంటనే వారితో ఫొటోలు దిగారు. అనంతరం తన కాన్వాయ్‌లో విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరారు.



హోటల్ సిబ్బందితో ఫొటో దిగిన డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క

ఎన్‌సీసీ నేషనల్ ట్రెక్కింగ్ శిబిరానికి జీఎంఆర్ ఐటీ విద్యార్థిని



ఎం.నందినీ వర్మ

రాజాం సిటీ: కేరళలోని ఉదగ మండలమ్‌లో ఈ నెల 6 నుంచి 13 వరకు జరగనున్న ఎన్‌సీసీ నేషనల్ ట్రెక్కింగ్ క్యాంపునకు స్థానిక జీఎంఆర్ ఐటీ విద్యార్థిని ఎం.నందినీవర్మ 14 ఆంధ్రా బెటాలియన్ తరపున ఎంపికైందని ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ ఎంపికలు ఇటీవల శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో జరిగాయన్నారు. ఆమెను ప్రిన్సిపాల్‌తో పాటు ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, స్టూడెంట్స్ డీన్ డాక్టర్ వి.రాంబాబు, విద్యార్థులు అభినందించారు.

అండర్–23 జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు రేపు

విజయనగరం: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న (ఆదివారం) అండర్– 23 విభాగంలో పురుషుల జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎల్.ఎస్.రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2001 సెప్టెంబర్ 1 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వారి ఒరిజినల్ ఆధార్, జన్మదిన ధ్రువపత్రాలతో పాటు స్టడీ సర్టిఫికెట్, ఆఖరి మూడేళ్ల మార్కుల జాబితాలతో పోటీకు హాజరుకావాలని కోరారు.

యథా సీఎం..తథా కళావతి

- వృద్ధురాలిని ఆలింగనం చేసుకుని పాదాభివందనం
- పాలకొండలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం
- విశ్వాసరాయి కళావతికి అపూర్వ ఆదరణ

పాలకొండ రూరల్: సిద్ధం, మేమంతా సిద్ధం సభలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలతో ఎలా మమేకమై..ఎంత ఆప్యాయంగా కలిసిపోతున్నారో రాష్ట్రప్రజలందరికీ విదితమే. యథా రాజా తథా ప్రజా అన్నట్లు తమ నాయకుడి బాటలోనే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మమేకమైపోతున్నారు. వారి కష్టాలను విని చలించిపోతున్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ నియోజకవర్గం అభ్యర్థి విశ్వాసరాయి కళావతికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం ఆమె పాలకొండ మండలంలోని తంపటాపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న క్రమంలో వృద్ధురాలు పడాల కామమ్మ కళావతి చేతిలో ఉన్న జగనన్న చిత్రపటాన్ని చూసి దగ్గరకు వచ్చింది. తనకు జగన్ బాబు మనుమడని, ఆయన వల్లనే పింఛన్ వస్తోందంటూ సంతోషం వెలిబుచ్చింది. వలంటీర్లు లేకపోవడంతో రెండు నెలలుగా పింఛన్ కోసం తాను పడుతున్న ఇబ్బందులను వివరించింది. దీంతో చలించిపోయిన కళావతి సదరు వృద్ధురాలిని ఆలింగనం చేసుకున్నారు. ప్రతిపక్షాల కుట్రే ఈ పరిస్థితికి కారణమని, మీరంతా జగనన్నను, తనను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని, సంక్షేమం మీ గడప వద్దకే వలంటీర్ల ద్వారా అందిస్తామని చెప్పారు. ప్రజల సమక్షంలో కామమ్మను సన్మానించి, పాదాభివందనం చేశారు. అనుకోని ఈ ఘటనతో కళావతి సున్నిత మనస్తత్వానికి చప్పట్లతో స్థానికులు హర్షం తెలిపారు. జై జగన్ నినాదంతో ప్రజలు ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు.



కామమ్మకు పాదాభివందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతి

ప్రచార పర్వం

ఘనంగా స్వాగతిస్తున్న జనం

2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేర్చారు. మళ్లీ నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోతో మీ ముందుకు వస్తున్నాం. హామీ ఇస్తే నిలబెట్టుకునేది..నెరవేర్చేది ఎవరో? ఎవరి పాలనలో పింఛన్ లబ్ధిదారులు కష్టపడకుండా ఇంటిదగ్గరే పెన్షన్ అందుకున్నారో? అందరూ గుర్తెరగాలి. రైతులకు అన్ని రకాలుగా సహాయం అందించే ప్రభుత్వ ఏదో గుర్తించాలి. ఈ ప్రభుత్వం రాకముందు ప్రతిపక్ష టీడీపీ పాలనలో పడిన ఇబ్బందులు గుర్తు చేసుకోవాలి. ఆ నాటి కష్టాలు మళ్లీ ఎదురు కాకుండా ఉండాలంటే అధికార వైఎస్సార్ సీపీని గెలిపించాలంటూ పార్వతీపురం మన్యం జిల్లాలోని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు గ్రామాల్లోకి ఎన్నికల ప్రచారం కోసం వస్తుంటే ఆయా గ్రామాల ప్రజలు ఎదురేగి హర్షధ్వానాలతో స్వాగతం పలుకుతున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.



పాలకొండ రూరల్: వీపీ రాజుపేటలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబుతో కలిసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతి, పార్టీ శ్రేణులు



గుమ్మలక్ష్మీపురం: కీసరి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి



బలిజిపేట: శివరాంపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు



సాలూరు: ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాజన్నదొరకు స్వాగతం పలుకుతున్న బంగారమ్మకాలనీ వాసులు

క్లుప్తంగా

జనసేన నాయకుల బరితెగింపు



తొత్తడాంలో స్వాధీనం చేసుకున్న చీరలు

పూసపాటిరేగ : మండలం తొత్తడాం గ్రామంలో జనసేన నాయకులు బరి తెగించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఇద్దరు జనసేన నాయకులు ఇంట్లో చీరలు వుంచడంతో సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం రాత్రి సీజ్ చేశారు. మండలంలోని తొత్తడాం గ్రామంలో ఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి జనసేన నాయకులు ఇంట్లో దాచిన 156 చీరలను సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎ.సన్యాసి నాయుడు తెలిపారు. గ్రామానికి చెందిన నందిక పైడిరాజు వద్ద 84 చీరలు, బొదిరెడ్ల జట్ల నాయుడు వద్ద 72 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికే చీరలు వుంచినట్లు గుర్తించి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రతి ఆస్పత్రిలో సీసీ కెమెరాలు

- డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక సర్వజన ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యమిత్రలు సమయపాలన పాటించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొందుతున్న రోగులను ప్రతిరోజూ పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీయాలన్నారు. సమావేశంలో టీమ్‌లీడర్లు తుంపల్లి జనార్దనరావు, భాను, దేవి, ఆర్.ముత్యాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రోగులను సకాలంలో ఆస్పత్రికి చేర్చాలి..

విజయనగరం ఫోర్ట్: రోగులను సకాలంలో ఆస్పత్రికి చేర్చాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ఉన్న 108 అంబులెన్స్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ప్రతిరోజూ వాహనం కండీషన్ చెక్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

ప్రారంభమైన తైక్వాండో జాతీయ సెమినార్

విజయనగరం: న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో మూడు రోజుల పాటు నిర్వహించతలపెట్టిన నేషనల్ రెఫరీ సెమినార్‌కు మంచి స్పందన లభించింది. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆమె చేతిలోనే ఫలితం

- సార్వత్రిక ఎన్నికల ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్లే అధికం
- అరకు పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీలు
- తుదిజాబితా ప్రకారం మొత్తం 15,54,633 మంది ఓటర్లు
- పురుష ఓటర్లు 7,53,709 మంది, మహిళలు 8,00,813మంది

పార్వతీపురం టౌన్:

అన్నింటా పురుషులతో సమానం అనిపించుకునే మహిళలు ఓట్లలో మాత్రం సగానికి పైగానే ఉన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల ఓటర్ల తుది జాబితాలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియను గత ఏడాది అక్టోబర్‌లో ప్రారంభించారు. మార్పులు, చేర్పులు, తొలగింపులు, సవరణల అనంతరం ఈ ఏడాది జనవరి 22న తుది జాబితా విడుదల చేశారు. అయితే అర్హులందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ఆ తర్వాత కూడా కొత్త ఓటర్లను చేర్పించడం, మార్పులు, చేర్పుల ప్రక్రియను కొనసాగించారు. 18 సంవత్సరాలు నిండిన వారిని, ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు వస్తున్న వారిని కూడా ఓటర్ల జాబితాలో చేర్చారు. ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రతి కళాశాలలోనూ అర్హత ఉన్న వారందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను ఇందులో భాగస్వాములను చేశారు. దీంతో ఈనెల 27న విడుదల చేసిన తుది జాబితాలో పురుషుల కంటే అతివలే అధికంగా ఉన్నారు.



ఓటర్ల వివరాలు..

నామినేషన్ల ప్రక్రియ వరకు ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పు ప్రక్రియ కొనసాగించాలని ఎన్నికల కమిషన్ సూచించింది. దీంతో ఎన్నికల తుది జాబితాను ఈ నెల 25న రూపొందించారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడంతో పాటు స్వీప్ కార్యక్రమాలు కూడా విస్తృతంగా నిర్వహించడంతో ఓటర్లు పెరిగారు. గత సోమవారం విడుదల చేసిన తుది జాబితా ప్రకారం అరకు పార్లమెంట్ వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 15,54,633 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

యువ ఓటర్లు 27,819 మంది

ఓటర్ల జాబితాలో 18–19 ఏళ్ల యువ ఓటర్లు ఉండగా వారిలో యువకులు15,448, మంది యువతులు 12,367 మంది మొత్తం 27,819 మంది ఉన్ననారు. 85ఏళ్లు దాటిన వృద్ధులు 6,623 మంది, దివ్యాంగులు 21,894 మంది, మూగ, చెవుడు, దృష్టిలోపం ఉన్నవారు 4628 మంది, ఎన్ఆర్ఐ ఓట్లు 23, సర్వీసు ఓటర్లు 2520 మంది ఉన్నట్లు అధికారికంగా వెల్లడించారు.

ఓటు నమోదుపై పెరిగిన చైతన్యం

ఎన్నికల తుది ఓటరు జాబితా ప్రకారం పురుషుల కంటే మహిళలు అధికంగా ఉన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ వారిదే పైచేయి. ఎన్నికలు, ఓట్ల నమోదుపై గతంలో కంటే మహిళల్లో చైతన్యం పెరిగింది. దీంతో ఓటర్ల నమోదులో పాల్గొని తమ హక్కును దక్కించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 15,54,633 మంది ఓటర్లు ఉండగా పురుషులు 7,53,709 మంది, స్త్రీలు 8,00,813 మంది ఉన్నా రు. ఈ లెక్కన 47,104 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. తాజా మూడు నెలల్లో జిల్లాలో 9,820 మంది ఓటర్లు పెరిగారు. రానున్న ఎన్నికల్లో నారీమణులే నిర్ణేతలుగా మారనున్నారు.

మహిళల్లో పెరిగిన ఉత్సాహం

ఓటు హక్కుపై వివిధ రూపాల్లో అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా యంత్రాంగం వివిధ కార్యక్రమాలు నిర్వహించి ఓటు ప్రాధాన్యతపై ప్రజలకు స్వీప్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించింది. దీంతో మూడు నెలల్లో ఓటర్లు పెరిగారు. మొత్తం ఓటర్లలో పురుషుల కంటే స్త్రీలు అధికంగా ఉన్నారు. మహిళల్లో చైతన్యం, ఉత్సాహం పెరగడంతోనే వారి ఓటర్ల సంఖ్య పెరిగిందని అధికారులు వెల్లడించారు.

అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పాలకొండ	94,969	1,00,036	15	1,95,020
కురుపాం	94,336	99,736	42	1,94,114
పార్వతీపురం	93,514	96,292	11	1,89,817
సాలూరు	99,770	1,04,715	4	2,04,489
అరకు	1,19,429	1,26,053	7	2,45,489
పాడేరు	1,19,790	1,28,581	16	2,48,387
రంపచోడవరం	1,31,901	1,45,400	16	2,77,317
మొత్తం	7,53,709	8,00,813	111	15,54,633



లక్ష్మీనారాయణపురం గ్రామంలో స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

బాబూ నిన్ను మరి రానివ్వం



వైఎస్సార్‌సీపీలో చేరిన బంటువానివలస టీడీపీ నాయకులు



సాలూరు: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో రాజన్నదొర

- వైఎస్సార్‌సీపీలో 60 టీడీపీ కుటుంబాల చేరిక

పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు ఆకర్షితులవుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు కుటుంబాలతో సహా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని అడ్డాపుశీల పంచాయతీ పరిధి బంటువానివలస గ్రామం నుంచి స్థానిక సర్పంచ్ రామకృష్ణ సారథ్యంలో వైఎస్సార్‌సీపీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సమక్షంలో అధికాన పార్టీలో పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం చేరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ ముఖ్య నాయకులు సింహాచలం, సూర్యనారాయణ, సీతంనాయుడు, కిరణ్, మధులతో పాటు వారికి చెందిన 60 కుటుంబాల వారున్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారంతా జగనన్నకు మద్దతుగా నిలుస్తామని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలవనివ్వబోమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు వారందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అందరం కలిసికట్టుగా పని చేసి మరో 10 రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాలూరులో 50 కుటుంబాల చేరిక

సాలూరు: మండలంలోని మారేయ్యపాడు, బొర్రపణుకువలస గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో శుక్రవారం చేరారు. వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, స్థానిక సర్పంచ్ బేటుకూరి రామ్మూర్తి, ఎంపీటీసీ అనూషల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన బేటుకూరి విక్రమ్, శంకరరావు, పెంటయ్య, నగరయ్య, మల్లయ్య తదితర సుమారు 50 కుటుంబాలు టీడీపీ, సీపీఎంలను వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. సాలూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర ఆయన స్వగృహంలో వారికి పార్టీ కండువాలు వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా రాజన్నదొర కోరారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకం

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్‌మోహనరావు



డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్‌మోహనరావు

పార్వతీపురం టౌన్: దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకమని పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్‌మోహనరావు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని డీకేపట్నం, ఎస్.ములగ గ్రామాల్లో ఫ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. సిబ్బందితో కలిసి ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలు పరిశీలించి దోమల లార్వా ఎక్కడైనా వృద్ధి చెందుతోందా? అని తనిఖీ చేశారు. అదేవిధంగా జ్వర లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అని ఆరా తీశారు. గ్రీన్ అంబాసిడర్స్ కాల్వలో చెత్త తీయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ తదితర జ్వరాలకు కారణమవుతాయని, కాల్వల్లో చెత్త వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని వీటిని లక్ష్యంగా చేసుకుని డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైడేను పాటించాలంటూ అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష జరిపి డ్రైడే పటిష్ఠ నిర్వహణకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. డ్రైడే వివరాల ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు కె.తిరుపతిరావు, శ్రీలక్ష్మి, కార్యాలయం సిబ్బంది బి.ప్రసాదరావు, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో పునర్జన్మ



సత్యవతి కార్నియాను సేకరిస్తున్న వైద్య సిబ్బంది

రాజాం సిటీ: మండల పరిధి పెనుబాక గ్రామానికి చెందిన బండి సత్యవతి (73) గురువారం సాయంత్రం మృతి చెందింది. ఆమె మృతి చెందినప్పటికీ మరో ఇద్దరికి వెలుగులు నింపాలని కుటుంబ సభ్యులు నిశ్చయించుకున్నారు. దీంతో నేత్రదానం చేసేందుకు భర్త బండి కృష్ణ, కుమారులు జెడ్పీటీసీ సభ్యులు బండి నర్సింహులు, శ్రీనివాసరావు, కోటి ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని స్థానిక రెడ్‌క్రాస్ సభ్యులకు తెలియజేయడంతో వారు శ్రీకాకుళం నేత్ర సేకరణ కేంద్రానికి సమాచారం అందించా రు. రాత్రి 12 గంటల సమయంలో సత్యవతి నుంచి కార్నియాను సేకరించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తా సాయి, పెంకి చైతన్య, ఆప్థాలమిక్ అధికారి ఎస్.వసంతరావు మాట్లాడుతూ నేత్రదానం కుటుంబ సాంప్రదాయం కావాలని అన్నారు. పెనుబాక గ్రామం నుంచి ఇప్పటి వరకు ముగ్గురు దానం చేశారని పేర్కొన్నారు.

జెడ్పీటీసీకి పలువురి పరామర్శ

రాజాం మండల జెడ్పీటీసీ బండి నర్సింహులుకు శుక్రవారం పలువురు పరామర్శించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, మండల కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, పాలవలస శ్రీనివాసరావు, వి.చిన్నారావులు విషయం తెలుసుకుని గ్రామానికి చేరుకున్నారు. సత్యవతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నూతన విద్యా విధానంతోనే యువతకు భవిష్యత్తు

- విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా విధానంపై సదస్సు



యూనివర్సిటీ అధ్యాపక బృందంతో ముఖ్యఅతిథి శంకరానంద

విజయనగరం అర్బన్: దేశ యువత బంగారు భవిష్యత్తు కోసం నూతన విద్యా విధానం అమలు కొనసాగాలని భారతీయ శిక్షన్ మండల్ జాతీయ కార్యదర్శి బీఆర్ శంకరానంద అన్నారు. స్థానిక గిరిజన యూనివర్సిటీలో జాతీయ విద్యావిధానం–2020పై శుక్రవారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానం విద్యార్థిలో ఆత్మస్థైర్యాన్ని ఇవ్వడం లేదని, లక్ష్యం సాధించకపోతే ఆత్మహత్యకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. ట్రైబల్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ అనిరుద్‌కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో డీన్ ఆచార్య జితేంద్రమోహన్ మిశ్రా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బోట్ల యజమానుల పేర్ల నమోదు

- మత్స్యశాఖ డీడీ నిర్మలాకుమారి



చింతపల్లి తీరంలో వేట నిషేధ భృతి రెన్యూమరేషన్ చేస్తున్న డీడీ

పూసపాటిరేగ : జిల్లాలో మత్స్యకార భరోసా – వేట నిషేధ భృతి పథకానికి సంబంధించి ఈ నెల 2 నుంచి ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో ఉన్న బోట్లుకు సంబంధించిన పేర్లు నమోదు చేస్తున్నట్టు మత్స్యశాఖ డీడీ నిర్మలాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి, తిప్పలవలస, పతివాడబర్రిపేట, తమ్మయ్యపాలెం, ముక్కాం, చేపలుకంచేరు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో రెన్యూమరేషన్ జరుగుతున్నట్టు పేర్కొన్నారు. ఆయా కేంద్రాల్లో ఉన్న బోట్లుకు సంబంధించి పేర్లు నమోదు చేయించుకోవడం, రిజిస్ట్రేషన్ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, వాలిడ్ ఫిషింగ్ లైసెన్సు తదితర పత్రాలను పరిశీలించి వేట నిషేధ భృతికి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే పూసపాటిరేగ, భోగాపురం మండలాలులో 3 వేలకు పైబడి మత్స్యకారులు పేర్లు నమోదయ్యాయన్నారు. కొద్ది రోజులులో పూర్తి స్థాయిలో సభ్యుల అర్హతలును బట్టి గుర్తించడం జరుగుతోందన్నారు.

జిల్లాలో లబ్ధి పొందిన చేనేత కార్మికులు వివరాలు

సంవత్సరం	లబ్ధి పొందిన చేనేత కార్మికులు	జమ అయిన నగదు (రూ.కోట్లలో..)
2019-20	638	1.53
2020-21	765	1.83
2021-22	722	1.73
2022-23	716	1.72
2023-24	754	1.81



వేపాడ: వల్లంపూడిలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికులు

నేతన్న నేస్తంతో చేనేతకు ఊపిరి

- మగ్గాలకు పని కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- చేనేత కార్మికుల బతుకుల్లో వెలుగులు
- వలసల నుంచి కార్మికులు వెనక్కి...

వేపాడ: గత పాలకుల నిర్లక్ష్యంతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన చేనేత రంగం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మళ్లీ ఊపిరిలూదింది. గతంలో చేనేతకు గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వాల నుంచి కార్మికులకు తగిన ప్రోత్సాహం లభించకపోవడంతో కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ వృత్తిని వీడి వేరే వృత్తుల్లోకి వెళ్లి వలసబాట పట్టారు. తమ వృత్తిని వీడడం వారికి ఇష్టం లేకున్న తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సిన దుస్థితి. ఈ క్రమంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగనన్న ప్రభుత్వం ప్రజా సంకల్ప యాత్రలో చేనేత కార్మికుల కష్టాలను కళ్లారా చూశారు. చలించిపోయారు. స్వాతంత్ర్య పోరాటంలో తనదంటూ ఒక ముద్ర వేసిన చేనేత రంగంపై పాలకుల నిర్లక్ష్యాన్ని చూసి జగన్ ప్రభుత్వం ఆ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. చేనేత కార్మికులకు భరోసా కల్పిస్తూ నేతన్న నేస్తం పథకం అమలు చేయడంతో చేనేత రంగానికి పూర్వ వైభవం వచ్చింది. వలసబాట పట్టిన కార్మికులు స్వగ్రామాలకు వచ్చారు. మూలకు చేరిన మగ్గాల దుమ్ము దులిపి పని చేపట్టారు.

నేతన్న నేస్తం పథకంతో జిల్లాలో 765 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతన్న నేస్తం పథకానికి 2019 – 20లోనే శ్రీకారం చుట్టారు. దీంతో ఐదేళ్లలో ఐదు పర్యాయాలు నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతీ లబ్ధిదారునికి 1,20,000 రూపాయిలు చొప్పున ఐదేళ్లలో 8.62 కోట్లు లబ్ధి పొందగలిగారు. ప్రతీ ఏటా నెలకు రెండు వేలు చొప్పున 12 నెలలకు 24 వేలు రూపాయిలు చొప్పున లబ్ధిదారునికి నేరుగా ఖాతాల్లో జమ చేశారు.

చేనేత కుటుంబాలకు భరోసా



చేనేత కుటుంబాలకు నేతన్న నేస్తం పథకం భరోసా కల్పించింది. చేనేతకు ప్రోత్సాహం లేక కార్మికులు చేసే పనికి గిట్టుబాటు లేకపోవటంతో మగ్గాలు వేయలేకపోయేవారం. దీంతో ప్రభుత్వం చేనేత కార్మికులకు నెలకు రెండు వేలు చొప్పున ఏడాదికి 24వేలు రూపాయిలు వేయడంతో కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయి.

– అల్లాడ అప్పారావు, చేనేత కార్మికుడు, వల్లంపూడి, వేపాడ

లబ్ధి పొందా..



నేతన్న నేస్తం పథకం వల్ల మూలకు చేరిన మగ్గాలను పైకితీసి పనులు చేస్తున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో పనులు లేకపోవటంతో పెట్రోల్ బంకులో పని చేసి కుటుంబాన్ని పోషించుకునేవారం. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నేతన్న నేస్తంతో మగ్గాం పని చేస్తున్నాను. ప్రతీ ఏటా అందిస్తున్న నేస్తం సొమ్ముతో నూలు కొనుకోవటంతో పాటు కుటుంబానికి భరోసా కలిగింది. చేనేత కార్మికులను ఆదుకున్న సీఎం వెంట నడుస్తాం.

– మాదన మల్లేసు, చేనేత కార్మికుడు, వల్లంపూడి, వేపాడ

ఊపిరి పోసిన నేతన్న నేస్తం



జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన నేతన్న నేస్తం పథకం చేనేత కార్మికుల కుటుంబాలకు ఊపిరి పోసింది. వల్లంపూడి బాపూజీ చేనేత సొసైటీ నుండి కార్మికులు మరింత ప్రోత్సాహం అందించి తయారుచేసిన చీరలు, పంచెలను కొనుగోలుకు ఏర్పాటు చేయటంతో చేనేత కార్మికులకు పూర్వ వైభవం కలిగింది.

– కవల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు, బాపూజీ చేనేత సంఘం, వల్లంపూడి, వేపాడ

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం



ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

భోగాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జిల్లా పరిషత్ చైర్మన్, ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రామచంద్రపేట, కొంగ్రాజుపాలెం, భోగాపురం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు తీన్‌మార్ డప్పులు మోతలతో సాదర స్వాగతం పలికారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎంపీ బెల్లాన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో వారు మాట్లాడారు. చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ అని అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో కూడా ఇదే మాదిరిగా 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒకటి కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి, సంక్షేమం అందించే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మరో రెండు సంవత్సరాల్లో పూర్తి కాబోతుందని, తద్వారా ఈ ప్రాంతంలోని చాలామంది నిరుద్యోగ యవతకు ఉద్యోగ, ఉపాధి లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత ఎన్డీఏ తనషేప పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థికి ఈ ప్రాంతం పట్ల ఎటువంటి అవగాహన లేదని, కేవలం వేల కోట్ల సంపాదనతో ఇక్కడకు వచ్చి ఎన్నికల సమయంలో హడావిడి చేస్తారని, తిరిగి ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే అమెరికా వెళ్లి పోతారని ఏద్దేవా చేశారు. బడ్డుకొండ అప్పలనాయుడిని ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు.

మైదానం, కొండ ప్రాంతాలు కలగలిపిన పాలకొండ నియోజకవర్గం కేవలం 58 నెలల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ప్రగతిపట్టాలెక్కింది. ఊరూరా ప్రగతి మంత్రం ప్రతిధ్వనిస్తోంది. ఇంటింటా సంక్షేమ వికాసం స్పష్టంగా కనిపిస్తోంది. నవరత్న కాంతులు వెదజల్లుతున్నాయి. పర్యాటక సొబగులు అద్దుకున్నాయి. గిరిజన గూడలకు 'మార్గం' సుగమమైంది. సెల్ టవర్ల ఏర్పాటుతో సిగ్నల్స్ సమస్యలు పరిష్కారమయ్యాయి. విద్య, వైద్య సదుపాయాలు అక్కరకు వచ్చాయి. గిరిజనులు సాగుచేసే భూములకు శాశ్వత హక్కులు కలిగాయి. వ్యవసాయ రాయితీలు చేతికందుతున్నాయి. అందుకే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు పాలకొండ వాసులు జై కొడుతున్నారు.



రూ.50 కోట్లతో నిర్మితమవుతున్న సీతంపేట సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి

పాలకొండలో ప్రగతి మంత్రం

- 58 నెలల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరవళ్లు
- బడుగులకు రాజ్యాధికారం
- ఇంటింటా 'నవరత్న' వికాసం
- రూ.84.34 కోట్లతో ఆస్పత్రుల అభివృద్ధి
- 12వేల మంది గిరిజన రైతులకు 'పట్టా'భిషేకం
- 19,300 ఎకరాలకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ
- వీరఘట్టం–వంగర మండలాల మధ్య వంతెన నిర్మాణం
- మన్యంలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట
- మారుమూల గిరిజన గూడలకు పక్కా రోడ్లు
- సెల్‌టవర్ల ఏర్పాటుతో తీరిన సిగ్నల్స్ సమస్యలు
- అందుబాటులో విద్య,వైద్య సదుపాయాలు

పాలకొండ రూరల్:

పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని మండలాలతో కూడిన పాలకొండ నియోజకవర్గంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి మంత్రం గట్టిగా పనిచేసింది. సామాజిక చైతన్యం, సంక్షేమాభివృద్ధి వెల్లువిరుస్తోంది. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కలిగింది. అన్ని పదవుల్లో మహిళలకు 50 శాతం, ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు దక్కాయి. ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గిరిజనులకు అన్నింటా ప్రాధాన్యం లభించింది. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు అక్కరకు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయాలు, వైఎస్సార్ జగనన్న కాలనీలు, నాడు–నేడు నిధులతో విద్యాలయాలు, ఆస్పత్రుల సుందరీకరణతో గ్రామాల రూపురేఖలే మారిపోయాయి. ఏ ఊరు వెళ్లిచూసినా ప్రగతి స్పష్టంగా కనిపిస్తోంది. 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబునాయుడు పాలకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఏ నాడూ కృషిచేయలేదని, ఏ ఒక్కరికీ పూర్తిస్థాయిలో 'సంక్షేమాన్ని' సమకూర్చలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం 58 నెలల్లో పాలన అంటే ఇది అని జగన్‌మోహన్‌రెడ్డి చూపించారన్న చర్చ రచ్చబండలపై సాగుతోంది.

వైద్యరంగానికి పెద్ద పీట

సీతంపేటలోని సీహెచ్‌సీను ప్రభుత్వం రూ.22కోట్ల వ్యయంతో ఆధునీకరించి వంద పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దింది. రూ.50 కోట్లతో ఇక్కడే సూపర్‌స్పెషాల్టీ ఆస్పత్రిని నిర్మిస్తోంది.


ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించేలా తీర్చిదిద్దిన పాలకొండ ఏరియా ఆస్పత్రి

పాలకొండ ఏరియా ఆస్పత్రికి రూ.5 కోట్ల ఖర్చుతో ఆధునిక సొబగులు అద్దింది. పాలకొండ నగర పంచాయతీలో రూ.96 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం తలపెట్టింది. నియోజకవర్గంలో పీహెచ్‌సీల అభివృద్ధితో పాటు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.11.38 కోట్లతో 63 ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. ఊరూరా వైద్యసేవలు అందించేందుకు రూ.12.89 కోట్లతో 62 వెల్‌నెస్ కేంద్రాలను నిర్మిస్తోంది. ఇప్పటికే 8 భవనాలు అందుబాటులోకి వచ్చాయి. మరో 54 భవనాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి.

పల్లె సిగలో ప్రభుత్వ కార్యాలయాలు


వీరఘట్టం మండలం తెట్టంగి సచివాలయం

నియోజకవర్గంలో మొత్తం 145 పంచాయతీలు ఉన్నాయి. ఇక్కడ నివసించే 2,43,267 మందికి ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రభుత్వం 102 సచివాలయాలను మంజూరు చేసింది. వీటికి రూ.34.80కోట్లతో పక్కా భవనాలు నిర్మిస్తోంది.

శాశ్వత ప్రయోజనార్థం

గత ప్రభుత్వం అర్ధాంతరంగా విడిచిపెట్టిన కిమ్మి–రుషింగి వంతెన పనులను రూ.29.5కోట్లతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తిచేసింది. అన్నదాతలు, పాడిరైతులకు ప్రయోజనకరంగా పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను పాలకొండలో రూ.కోటి ఖర్చుతో నిర్మించింది. రూ.3 కోట్లపైబడి నిధులతో పాలకొండ–రాజాం రోడ్డు పనులు పూర్తిచేసింది. రూ.31లక్షల నిధులతో 3 బస్‌షెల్టర్లు, 22 రచ్చబండల నిర్మించారు. ఎన్‌ఆర్‌ఐఈజీఎస్ ద్వారా నియోజకవర్గంలో రూ.38.39 కోట్లతో 63.40 కిలోమీటర్ల మేర 26 గ్రామాలకు సంబంధించిన తారురోడ్లు పునరుద్ధరించారు. సీసీడీపీ పథకం కింద మంజూరైన రూ.75 లక్షల నిధులతో 8 సీసీ రోడ్లు అభివృద్ధిచేశారు. వీరఘట్టం మండ కేంద్రంలో రూ.5.50 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.


పాలకొండ మార్కెట్ కమిటీ యార్డులో నిర్మితమైన అగ్రి, పశువ్యాధి నిర్ధారణ కేంద్రం ఇదే..


ప్రజలకు సేవలందిస్తున్న వీరఘట్టం మండల పరిధిలో కిమ్మి–రుషింగి వంతెన

బాగు'బడి'ందిలా..

పేద కుటుంబాల పిల్లల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రయోజకులుగా తీర్చిదిద్దుతోంది. వారికి కావాల్సిన సమస్త విద్యాసామగ్రిని సమకూర్చుతోంది. నాడు–నేడు కింద నియోజకవర్గంలోని 356 ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించింది. రూ.1280.51కోట్ల ఖర్చుతో తొలి, రెండవ విడతల్లో 205 పాఠశాలలను ఆధునీకరించింది.


కార్పొరేట్‌కు ధీటుగా మండలంలోని లుంబూరు పాఠశాల

అన్నదాతకు అండా దండ

వ్యవసాయ ఆధారితమైన ఈ ప్రాంతాల్లో సాధారణ, కౌలు, గిరిజన రైతులు అధికం. వారికి సేద్యంపై నమ్మకం కల్పించి అండా దండగా జగన్ ప్రభుత్వం నిలబడింది. విత్తనం నుంచి పంట కొనుగోలువరకు సేవలందించేందుకు వీలుగా నాలుగు మండలాల్లో సచివాలయాలకు అనుసంధానంగా 93 రైతు భరోసా కేంద్రాలను నిర్మించింది. దీనికి రూ.21.25 కోట్ల ఖర్చు చేసింది. నియోజకవర్గంలో 41వేల పైచికులు రైతు కుంబాలు ఏటా 27 వేల హెక్టార్లల్లో సేద్యంపై ఆధారపడుతున్నారు. వారికి విత్తనాలు, ఎరువులతో అందించడంతో పాటు పెట్టుబడి సాయం (రైతు భరోసా) నిధులు 5 విడతల్లో రూ.55.83 కోట్లు నేరుగా రైతు ఖాతాలు అందించడంతో ఆర్‌బీకేలు కీలకంగా వ్యవహరించాయి. రూ.193 కోట్ల వ్యయంతో తోటపల్లి కాలువలను ఆధునీకరణ పనులు చేపట్టింది.


భామిని మండలం నులకజోడు రైతుభరోసా కేంద్రం


పాలకొండ నియోజకవర్గ మ్యాప్

తాగునీటి వసతి...


గడబవలసలో రూపుదిద్దుకున్న రక్షిత తాగునీటి పథకం

ఆర్‌డబ్ల్యూఎస్ యంత్రాంగం ద్వారా నాలుగు మండలాల్లో రూ.142.72 కోట్ల ఖర్చుతో జల్‌జీవన్ మిషన్ పనులు శరవేగంగా చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో 835 పనులు జరుగుతున్నాయి.


వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు ఇలా...

పథకం	లబ్ధిదారులు	చెల్లించిన మొత్తం (రూపాయల్లో)
జగనన్న అమ్మఒడి	26,257	112,96,53,735
జగనన్న విద్యాదీవెన	16,294	29,22,73,751
జగనన్న వసతి దీవెన	13,588	14,55,18,256
వైఎస్సార్ రైతు భరోసా	44,420	209,05,56,450
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	1148	4,28,68,865
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు(రైతులకు)	13,303	3,91,75,446
ఇన్‌పుట్ సబ్సిడీ (రైతులకు)	90	5,00,130
మత్స్యకార భరోసా	16	2,50,000
వైఎస్సార్ పెన్షన్ కానుక	41,894	39,57,79,1000
వైఎస్సార్ చేయూత	22,638	99,94,31,250
వైఎస్సార్ ఆసరా	45,465	85,33,42,950
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీలకు)	58,509	8,56,54,609
వైఎస్సార్ కాపు నేస్తం	377	1,24,05,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	189	52,50000
వైఎస్సార్ కళ్యాణమస్తు/ షాదీతోఫా	74	50,20,000
డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	11,623	34,57,72,815
డా.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	7746	4,59,88,450
హౌసింగ్ (లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు)	2099	14,87,61,163
వైఎస్సార్ బీమా	647	9,55,65,000
వైఎస్సార్ వాహనమిత్ర	1296	3,76,30,000
జగనన్న చేదోడు (రజకులు, నాయీబ్రహ్మణులు, టైలర్లు)	1373	3,11,50,000
కోవిడ్ ప్రత్యేక సహాయం (తెల్ల రేషన్ కార్డుదారులకు)	45,594	99,59,55,336
జగనన్న తోడు(వడ్డీ)	3,973	19,57,967
నేతన్న నేస్తం	48	4,008,000
జగనన్న తోడు(రుణాలు)	6,476	12,05,76,644
జగనన్న గోరుముద్ద	14,966	14,82,68,162
జగనన్న ఇళ్ల స్థలాలు	6,316	65,07,50,000
ట్యాబ్‌లు	2,577	3,40,73,094
విద్యా కానుక	21,605	15,34,38,710
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	7,717	14,45,39,410

సొంతింటి భాగ్యం

పాలకొండ నగర పంచాయతీలోని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు 33 ఎకరాలను రూ.14.85 కోట్లతో ప్రభుత్వం కొనుగోలు చేసింది. 13 వందల మంది పేదలకు స్థలాలు కేటాయించింది. పాలకొండ పట్టణంలో రూ.3.38 కోట్ల ఖర్చుతో 57 రోడ్ల పనులు జరిగాయి. రూ.15 లక్షలతో పైపు లైన్ల పునరుద్ధరణ, 31 వీధి కాలువల పునరుద్ధరణకు రూ.98 లక్షలు ఖర్చుచేసింది. రూ.78 లక్షలతో వెంకటరాయుని కోనేరు, కళ్యాణి కోనేరుల అభివృద్ధి పనులు చేపట్టింది. రూ.40 లక్షలతో గటాలడెప్పివీధి సమీపంలో మినీ క్యాజ్ వే నిర్మించింది.


నగర పంచాయతీలోని అర్బన్ కాలనీలో సాగుతున్న గృహ నిర్మాణాలు


పాలకొండ నగర పంచాయతీ


సీతంపేటలో నిర్మితమైన విలేజ్ క్లినిక్


కొత్తగా నిర్మించిన పాలకొండ మండలం చింతాడకు గ్రామ రహదారి


రూ.3 కోట్లతో నిర్మించిన పాలకొండ–రాజాం రోడ్డు

గిరిపుత్రులకు భూ పట్టాలు

తొలినుంచి గిరిపుత్రులపై ఉన్న అభిమానంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలకొండ నియోజకవర్గంలో దాదాపు 12వేల పైచిలుకు గిరిజన రైతులకు 19,300 ఎకరాల్లో శాశ్వత కొండపోడు హక్కు పట్టాలను ప్రభుత్వం అందించింది. ఏజెన్సీలోని సచివాలయ గిరిజన యువతకు అవకాశాలు కల్పించింది. 50 ఏళ్లు దాటిన ప్రతీ గిరిజనుడికి సామాజిక పింఛన్ అందిస్తోంది.


సీతంపేట ఏజెన్సీలో వ్యవసాయంలో నిమగ్నమైన గిరిజన రైతులు

అక్కరకు వచ్చే చట్టం

- ప్రజల చేతిలో పాశుపతాస్త్రం
- లాండ్ టైటిల్ చట్టంపై చంద్రబాబు తప్పుడు ప్రచారం
- రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటోమ్యుటేషన్
- టీఆర్‌ఓలో ప్రజాప్రతినిధులుండరు
- అభ్యంతరాలుంటే హైకోర్టుకు వెళ్లొచ్చు
- ముందుగా 'శాశ్వత భూహక్కులు–భూరక్ష' పథకం అమలు

విజయనగరంఅర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం–2023ను పెనుభూతమని తెలుగుదేశం ప్రచారం చేస్తోంది. ఈ చట్టం టీడీపీ అక్రమార్జన మార్గాలకు సహకరించే కొన్ని స్వార్థశక్తులకు నిజంగానే పెనుభూతం. అలాంటి వారికి సింహస్వప్నం. ప్రజలకు మాత్రం పాశుపతాస్త్రం. నిత్యం వివాదాల చెరలో బంధించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితులను ప్రజలకు దూరం చేస్తుంది. ప్రజల స్థిరాస్తులపై పూర్తి హక్కు, భద్రత కల్పించే ఈ చట్టాన్ని దేశంలోనే మొదటిసారిగా ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చింది.

చట్టంపై తప్పుడు ప్రచారం

ఈ చట్టం ప్రకారం నియమితమయ్యే భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌ఓ) పరిధిలోకి ప్రజల స్థిరాస్తులన్నీ వెళ్లిపోతాయనే తప్పుడు ప్రచారాన్ని చంద్రబాబు చేస్తూ ప్రజలను భయపెడుతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అథారిటీ (ఎల్‌టీఏఓ) ఆర్డర్ లేకుండా టీఆర్‌ఓ టైటిల్ రిజిస్టర్‌లో ఏ మార్పు చేయడానికి అవకాశం ఉందని ఆ చట్టం స్పష్టంగా చెబుతోంది. టీఆర్‌ఓలో ప్రజల ఆస్తి హక్కులకు సంబంధించిన టైటిల్ రిజిస్టర్‌ను మాత్రమే నిర్వహిస్తారు. ఇరు పార్టీల వాదనలు విన్న తర్వాతే ఎల్‌టీఏఓ ఆర్డర్ ఇస్తారు. ఎల్‌టీఏఓగా ఉండే అధికారి జాయింట్ కలెక్టర్ అంతకంటే పై స్థాయ అధికారి మాత్రమే ఉంటారు. ఎల్‌టీఏఓ ఆర్డర్ ఇచ్చాక కూడా టీఆర్‌ఓ వేరుగా దాన్ని రిజస్టర్‌లో మార్చలేదు. ఆర్డర్ ప్రకారం ఆటోమ్యుటేషన్ జరిగిపోతుంది. ఇక్కడ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సివిల్ కోర్టుల జోక్యం ఉండదు. దీనివల్ల ప్రజల ఆస్తికి పూర్తి భద్రత ఏర్పడుతుంది.

చట్టంపై ప్రచారం చేస్తున్న అపోహలు

కూతురికి దానపట్టా దస్తావేజు రాయించడానికి టీఆర్‌ఓ అనుమతి పొందాల్సిన అవసరం ఏమాత్రం ఉండదు. దానికి సంబంధించిన పత్రాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే చాలు. ఆటోమేటిక్‌గా ఆ వివరాలు నమోదవుతాయి. ఎవరూ నేరుగా టీఆర్‌ఓ దగ్గరికి వెళ్లాల్సిన పనిలేదు. దీని కోసం లాయర్లు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారుల చుట్టూ తిరగాలిన్సన పని అసలే ఉండదు. అదేవిధంగా బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని ఆన్‌లైన్ ద్వారానే సమర్పించవచ్చు. అది ఆటోమేటిక్‌గా రిజిస్టర్ అవుతుంది. దాని కోసం కూడా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, లాయర్ల వద్దకు వెళ్లక్కర్లేదు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల వివరాలను టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేయడం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా కొనుగోలుదారుల వివాదాల గురించి భయపడకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.

అభ్యంతరాలుంటే హైకోర్టుకు వెళ్లొచ్చు

లభ్యంతరం ఉంటే తొలుత ఎల్‌టీఏఓకు అప్పీల్ చేసుకోవచ్చు. ఆ తర్వాత హైకోర్టును ఆశ్రయించవచ్చు. కోర్టుల్లో సవాల్ చేయడానికి అవకాశం ఉండదనే వాదన నిజం కాదు. ఆస్తిని వివాదాల రిజిస్టర్‌లో చేర్చడంపై అభ్యంతరం ఉంటే ఎల్‌టీఓఏ దగ్గర అప్పీలు చేసుకోవచ్చు. అక్కడా న్యాయం జరగలేదనుకుంటే హైకోర్టుకు వెళ్లొచ్చు. ఈ చట్టం ప్రకారం కోర్టుల కంటే తక్కువ సమయంలో వివాదాలను ఎల్‌టీఏఓ పరిష్కరిస్తుంది. టైటిల్ రిజిస్టర్‌లో రికార్డులు భద్రంగా సురక్షితంగా ఉంటాయి. అత్యంత కట్టుదిట్టంగా పారదర్శకమైన విధానంలో టీఆర్‌ఓలో వాటిని నిర్వహిస్తారు. ఆస్తిపై మీకున్న హక్కు గతం కంటే భద్రంగా పటిష్టంగా ఉంటుంది.

రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యుటేషన్

స్థిరాస్తిని కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత దాన్ని టీఆర్‌ఓ దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలనేది స్వార్థశక్తులు సృష్టించిన అపోహ. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటోమ్యుటేషన్ జరిగిపోతుంది. ఆస్తికి సంబంధించి టీఆర్‌ఓ చేసిందే తుది నిర్ణయమని దాన్ని సాధారణ సివిల్ కోర్టుల్లో సవాల్ చేయడం సాధ్యం కాదన్నది అభూత కల్పన. టీఆర్‌ఓ టైటిల్ రిజిస్టర్‌ను నిర్వహించే ఒక క్లర్క్ మాత్రమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఎల్‌టీఏఓ చెప్పింది చేయడం తప్ప టీఆర్‌ఓ దేనిపైనా సొంతంగా నిర్ణయం తీసుకునే అవకాశమే ఉండదు.

టీఆర్‌ఓలో ప్రజాప్రతినిధులుండరు

టీఆర్‌ఓ వ్యవస్థ అధికార పార్టీకి చెందిన లోకల్ ప్రజాప్రతినిధుల చేతిలో ఉంటుందని ప్రతి పౌరుడి బతుకు బానిస బతుకేనని మరో దారుణమైన ప్రచారం టీడీపీ చేస్తోంది. కానీ టీఆర్‌ఓలో ప్రజాప్రతినిధులుండరు. ఈ చట్టం వల్ల నష్టపోయేది లాయర్లు, బ్రోకర్లు, అవినీతి అధికారులు మాత్రమే. రైతుల్ని, సామాన్యుల్ని పీక్కు తినలేరని చట్టం స్పష్టంగా చెబుతోంది.

ముందుగా 'శాశ్వత భూహక్కులు– భూరక్ష' పథకం అమలు

రాష్ట్రంలో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టం అమలుకు ముందు చేపట్టాల్సిన రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగానే 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కులు–భూ రక్ష పథకాన్ని రూపొందించి నాంది పలికింది. రీ సర్వే పూర్తి చేసి అద్భుత ఫలితాలు ఫలితాలు సాధించడంతో అధికారులు వెనక్కి తిరిగి చూడలేదు. ఎక్కడికక్కడ సర్వేలు మొదలుకుని రికార్డుల వరకు రైతులకు పక్కాగా లెక్కకట్టి అందిస్తున్నారు. జిల్లాలో ఇంతవరకు మూడు విడతల్లో రీ సర్వే ప్రక్రియను చేపట్టాలనే లక్ష్యాన్ని జిల్లా యంత్రాంగం పెట్టుకుంది. ఇంతవరకు రెండు విడతల లక్ష్యాను పూర్తి చేశారు. మూడో విడత పూర్తి కావాల్సి ఉంది. జిల్లాలో ఉన్న 983 గ్రామాల్లో ఇంతవరకు 481 గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది.

హక్కులకు పూర్తి భద్రత



లాండ్ లైటిల్ చట్టంపై అపోహలు సరికాదు. స్థిరాస్తుల హక్కులకు పూర్తి భద్రత చేకూర్చడం, భూ యజమానులకు ప్రభుత్వమే భరోసాగా ఉండడం ఈ చట్టం ఉద్దేశం. భూములన్నింటికీ ఒకే రికార్డు ఉండడం, ఈ రికార్డును ఆన్‌లైన్‌లో పూర్తి రక్షణతో అందరికీ అందుబాటులో ఉంచడం వల్ల పారదర్శకత వస్తుంది. తారుమారు చేసే అవకాశం లేకుండా రికార్డులు నిర్వహిస్తారు. ఈ చట్టం వల్ల భూ వివాదాలు భారీగా తగ్గుతాయి. కొత్తగా భూ యజమాన్య వివాదాలు ఏర్పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

– కంటుభుక్త శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు, బార్ అసోసియేషన్ విజయనగరం

టీడీపీ నాయకుడిపై చెయ్యెత్తిన బాలయ్య

- వయస్సు తప్పుగా చెప్పడంతో నర్సిరెడ్డిపై దాడిచేసే యత్నం


నర్సిరెడ్డిపై దాడిచేసేందుకు వెళ్లిన బాలకృష్ణ

కొత్తవలస: టీడీపీ నాయకుడు, సినీనటుడు నందమూరి బాలకృష్ణ కొత్తవలస మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం నాయకుడు నర్సిరెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇచ్చే సమయంలో బాలకృష్ణ వయస్సు 63 సంవత్సరాలు అని చెప్పగానే ఆయనను కొట్టేందుకు చెయ్యి ఎత్తారు. దీంతో సభలో ఉన్నవారు ఒక్కసారిగా అవాక్కయ్యారు. నా వయస్సు 63 కాదు 74 అని చెప్పాలంటూ వెటకారంగా పళ్లబిగించి నర్సిరెడ్డికి సూచించారు. బాలకృష్ణ ప్రసంగమంతా శ్లోకాలు, సూక్తులు, పద్యాలతోనే సాగింది. చంద్రబాబు విజన్ 2047కు బదులు 247గా పని చేస్తున్నారని అనడంతో సభలో ఉన్నవారు నవ్వుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎస్.కోటను విశాఖపట్నం జిల్లాలో విలీనం చేస్తామని, ట్రైబల్ యూనివర్సిటీని తిరిగి కొత్తవలసకు తీసుకొస్తామని ఉత్తుత్తి ప్రకటనలిచ్చారు. విజయనగరం–కొత్తవలస రోడ్డుకు అడ్డంగా లైటింగ్ కట్టేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.